ప్రజల మాట ప్రగతి బాట

మేడ్చల్ నియోజకవర్గం

మేడ్చల్‌లో గెలుపు నాదే..

- లక్ష మెజార్టీ ఖాయం
- కీసరగుట్టలో మంత్రి పూజలు
- నామినేషన్ దాఖలు చేసిన మల్లారెడ్డి
- భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు
- బీజేపీ,కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు
- బీఆర్ఎస్ అంటే భరోసా.. కేసీఆర్ అంటే నమ్మకం
- కండ్లకోయలో భారీ ర్యాలీ
- పాల్గొన్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

కండ్లకోయలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

కీసరగుట్ట గర్భాలయంలో స్వామివారికి అభిషేకం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

కీసర, నవంబర్ 8: మేడ్చల్ నియోజకవర్గంలో ఈసారి గెలుపు నాదేనని మంత్రి చామకూర మల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మేడ్చల్ శాసనసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి కీసరకు విచ్చేసిన మంత్రి మల్లారెడ్డి ముందుగా కీసరగుట్టలోని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ రమేశ్‌శర్మ, వేదపండితులు మంత్రికి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి ఆలయంలోని ఆహ్వానించారు. గర్భాలయంలోని శ్రీ మూల విరాట్‌స్వామివారికి మంత్రి మల్లారెడ్డి ప్రత్యేక అభిషేకం చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో మంత్రిని ఆలయ చైర్మన్ తటాకం రమేశ్‌శర్మ శాలువా సత్కరించారు. వేదపండితులు మంత్రికి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి పథకాన్ని అర్హులకు అందించామన్నారు. మేడ్చల్‌లో కాంగ్రెస్, బీజేపీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో మేడ్చల్ నుంచి లక్ష మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. అనంతరం కీసరగుట్ట నుంచి నేరుగా మంత్రి మల్లారెడ్డి కీసరలోని ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీవో రాజేశ్‌కుమార్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు.కార్యక్రమంలో మేడ్చల్ బీఆర్ఎస్ నేతలు నందా రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి, మంద సంజీవరెడ్డి, సర్పంచ్ మాధురి వెంకటేశ్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నేతలు, మున్సిపాల్టీల బీఆర్ఎస్ నేతలు, చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే..తెలంగాణకు పెట్టుబడులు

జవహర్‌నగర్: బీఆర్ఎస్‌తోనే తెలంగాణలో అత్యధిక పెట్టుబడులు తీసుకువచ్చి, యువతకు ఉపాధి కల్పించామని బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డి అన్నారు. బుధవారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెంది న యువకులు కార్పొరేటర్ శారదామనోధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ చేశారు. ఈ సందర్భం గా మల్లారెడ్డి మాట్లాడుతూ ఉద్య మ నాయకుడే సీఎం కావడంతో తెలంగాణ ప్రగతి చెం దిందని, మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేస్తారన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారికి మల్లారెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.అదేవిధంగా జవహర్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేశ్ ఆధ్వర్యంలో మేడ్చల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కీసర: అంకిరెడ్డిపల్లిలో మంత్రికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేస్తున్న మండల ప్రధాన కార్యదర్శి నారాయణ

మంత్రిని సన్మానించి ఆశీర్వదిస్తున్న ఆలయ వేదపండితులు

మంత్రిని గజమాలతో సత్కరించిన నేతలు



మేడ్చల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు

మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన నాయకులు

బీఆర్ఎస్‌లో చేరిన మేడ్చల్ పట్టణానికి చెందిన యువకులు

నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 8: నోడల్ అధికారులు సమన్వయంతో విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎక్సైజ్, ఎన్నికల వ్యయం, జీఎస్టీ, ఎంసీసీ, నోడల్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల విధులను జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని, నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, నగదును జప్తు చేసిన సమయంలో తగు రీతిలో విచారణ చేసి తప్పనిసరిగా రశీదులను అందించాలని ఆదేశించారు. తగిన ఆధారాలను చూపిస్తే నగదును విడిపించుకునే వెసులుబాటు ఉంటుందని, ఈ విషయాన్ని తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, అధికారులు శ్రీనివాస్ మూర్తి, నర్సంహ, అరుణ్ కుమార్, విజయభాస్కర్ పాల్గొన్నారు.

17 నామినేషన్లు దాఖలు

కీసర, నవంబర్ 8: మేడ్చల్ శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఇప్పటి వరకు 17 నామినేషన్లు దాఖలైనట్లు కీసర ఆర్డీవో రాజేశ్‌కుమార్ తెలిపారు. బుధవారం భారత రాష్ట్ర సమితి నుంచి చామకూర మల్లారెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా రామంచర్ల శ్రీకాంత్, నవీన్‌కుమార్ సైనీ, బలిజపల్లి చంద్రమౌళి, గుమ్మిడి జైపాల్‌రెడ్డి, ఊర బాలసుబ్రహ్మణ్యంస్వామి, కందేపీ వీర వెంకటకృష్ణ మోహన్, కులకుర్ణ పవన్‌కుమార్, ఏదులకుంట జంగయ్య, పెద్దపల్లి మురళీధర్, మిట్ట నర్సయ్యగౌడ్, ఓకారం చౌదరీ, కంటే సాయన్న, కుంభం శ్రీలత, పూల్లురి రవి, దళిత బహుజన పార్టీ నుంచి పల్లవి సాంబయ్య, బరోస్ పార్టీ నుంచి చింతల అంకమ్మలు నామినేషన్లను దాఖలు చేశారు.

టీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీలో ఫ్రెషర్స్‌పార్టీ

శామీర్‌పేట, నవంబర్ 8: విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలతో పాటు తోటి విద్యార్థులతో స్నేహభావం, సమాజిక బాధ్యతలకు అందిపుచ్చుకోవాలని టీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ జగద్గిరిగుట్ట కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ సూచించారు. బుధవారం శామీర్‌పేటలోని క్యాంపస్‌లో ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించి మొదటి సంవత్సరం విద్యార్థులతో క్యాట్‌వాక్ చేయించారు. దీంతో ఫ్రెషర్స్ పార్టీతో విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సహంగా గడిపారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

రక్తదానం..మరొకరికి ప్రాణదానం

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 8: రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని నల్ల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ సి.వి.కృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధి చౌదరిగూడలోని నల్ల నర్సింహారెడ్డి కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం రక్తదానం జరిగింది. ఈ సందర్భంగా 200 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జి రాజేందర్, కళాశాల డీన్లు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

శామీర్‌పేట, నవంబర్ 8: తూంకుంట మున్సిపాలిటీలో మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్ తండ్రి సురేశ్‌యాదవ్ వర్ధంతి సందర్భంగా మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులకు బుధవారం దుస్తులను మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వాణివీరారెడ్డి, కౌన్సిలర్ రాజ్‌కుమార్‌యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, సుభాష్‌యాదవ్, ఆనంద్‌యాదవ్, ప్రహ్లాద్‌యాదవ్, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఫీడర్ల మరమ్మతు

శామీర్‌పేట, నవంబర్ 8: 33-11కేవీ అలియాబాద్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ హెచ్‌బీఎల్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా అలియాబాద్, లాల్‌గడి మలక్‌పేట, మజీద్‌పూర్ గ్రామాలు, పారిశ్రామిక వాడల్లో గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.